క్లుప్తంగా

ఘనంగా అంకాళమ్మ తిరునాల



దుంపలగట్టు అమ్మవారు

ఖాజీపేట : దుంపలగట్టు అంకాళమ్మ తిరునాల మహోత్సవం వైభవంగా జరుగుతున్నాయి. రెండవ రోజున ఆలయ పూజారి అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. పెద్ద ఎత్తున భక్తులు ఆలయానికి చేరుకుని అమ్మవారిని దర్శించుకున్నారు. బోనాలతో అమ్మవారికి నైవేద్యం సమర్పించి, ప్రత్యేక పూజలు చేయించి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయం వద్ద ఎలాంటి ఇబ్బందులు లేకుండా పోలీసులు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు.

అన్నప్రసాద సేవ



అగస్త్యేశ్వరస్వామి ఆలయంలో భోజనం వడ్డిస్తున్న నిర్వాహకులు

ప్రొద్దుటూరు : స్థానిక అగస్త్యేశ్వరస్వామి ఆలయంలో సోమవారం శివోహం అన్నప్రసాద సేవా సంఘం ఆధ్వర్యంలో అన్నప్రసాద సేవ నిర్వహించారు. ఈ సందర్భంగా సేవా సంఘం అధ్యక్షుడు శెట్టిపల్లె రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ఆంధ్రబ్యాంక్ రిటైర్డు మేనేజర్ మూల వెంకటరామిరెడ్డి జ్ఞాపకార్థం ఆయన భార్య లక్ష్మీదేవి, కుమారులు శ్రీకాంత్‌రెడ్డి, సుమంత్ రెడ్డి, కోడళ్లు లక్ష్మీప్రియ, మనుమళ్లు అర్జున్‌రెడ్డి, ఆర్యన్‌రెడ్డి, కుమార్తె జ్యోతి ఈ అన్నదాన కార్యక్రమం నిర్వహించారన్నారు. ఈ కార్యక్రమంలో మూల వెంకటరామిరెడ్డి సోదరులు వేణుగోపాల్‌రెడ్డి, గజ్జల వెంకటేశ్వరరెడ్డి, పాలూరు వెంకటసుబ్బారెడ్డి, అనురాధ, శ్రీవాణి, పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

బిషప్‌కు అభినందనలు



కడప బిషప్ సగినాల పాల్‌ప్రకాష్‌ను సన్మానిస్తున్న చిత్తాబాలిరెడ్డి తదితరులు

కలసపాడు : కడప కథోలిక పీఠాధిపతి డాక్టర్ సగినాల పాల్‌ప్రకాష్ ఇటీవల కడప బిషప్‌గా నియమితులయ్యారు. ఈయనను కలసపాడు, పోరుమామిళ్ళ మండలాల్లోని శాంతిప్రేమ సేవా సమాజ సంస్థ వ్యవస్థాపకులు, సెయింట్ ఆంటోనీస్ పాఠశాల చైర్మన్ చిత్తాబాలిరెడ్డి, రంగసముద్రం సర్పంచ్ చిత్తారవిప్రకాష్‌రెడ్డి, రాష్ట్ర ఫుడ్ కమీషన్ చైర్మన్ చిత్తావిజయప్రతాప్‌రెడ్డి సోమవారం కడపలో కలిసి ఆయనకు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కడప పీఠానికి అధిపతిగా బద్వేలుకు చెందిన వారు కావడం పట్ల విద్య, వైద్యం, సామాజిక రంగాల్లో అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో చిత్తాఅల్ఫోసమ్మ, జగదీశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

ఖాజీపేట : బి.కొత్తపల్లె పంచాయతీలోని కుమ్మర కొట్టాలులో ప్రజల దాహాన్ని తీర్చేందుకు ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని వైఎస్సార్‌సీపీ రైతు విభాగం అధ్యక్షుడు నాగిరెడ్డి, సర్పంచ్ గంగిరెడ్డి సుబ్బమ్మ చేతులమీదుగా ప్రారంభించారు. వేసవి ప్రభావం అధికంగా ఉన్నందున ప్రజలకు మంచి నీరు అందించాలన్న లక్ష్యంతో చలివేంద్ర ఏర్పాటు చేసినట్లు చెప్పారు.

పార్టీ అభివృద్ధికి కృషి చేస్తా

పోరుమామిళ్ల : ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి తనయుడు ఆదిత్యారెడ్డిని పార్టీ రాష్ట్ర విద్యార్థి విభాగ ప్రధాన కార్యదర్శిగా నియమించిన సందర్భంగా సోమవారం ఆయన కడపలో పార్టీ జిల్లా అధ్యక్షుడు రవీంద్రారెడ్డిని, మాజీ ఉప ముఖ్యమంత్రి అంజాద్‌బాషాను కలసి పుష్ప గుచ్ఛాలు అందించారు. వారి సహకారంతో నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. ఆయన వెంట ఎస్సీ సెల్ అధ్యక్షుడు పులి సునీల్‌కుమార్, విద్యార్థి జిల్లా నాయకుడు సాయినారాయణరెడ్డి ఉన్నారు.

నియామకం

పోరుమామిళ్ల : విద్యుత్ ఉద్యోగుల ఎస్సీ ఎస్టీ సంక్షేమ సంఘం నూతన జిల్లా అధ్యక్షుడుగా ఇసుకల రవిచంద్రశేఖర్‌ను ఎన్నుకున్నారు. సోమవారం సంఘానికి ఎన్నికలు జరిగాయి. రవిచంద్రశేఖర్ పోరుమామిళ్ల డివిజన్‌లో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా పని చేస్తున్నారు. నూతన కమిటీ ఎన్నికకు సహకరించిన వారందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అసోసియేషన్ బలోపేతానికి కృషి చేస్తానన్నారు.

పెద్దపులి వాహనంపై రామలింగేశ్వరుడు

ప్రొద్దుటూరు కల్చరల్ : రామేశ్వరంలోని ముక్తిరామలింగేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలను వైభవంగా నిర్వహిస్తున్నారు. సోమవారం ఉదయం ప్రధాన కలశ పూజ, హోమాలను నిర్వహించి పూర్ణాహుతి సమర్పించారు. సాయంత్రం లలిత సహస్రనామ పారాయణం, కుంకుమార్చన, దశ హారతి ఇచ్చారు. రాత్రి పెద్దపులి వాహనంపై గంగా, రాజరాజేశ్వరిదేవి సమేత ముక్తిరామలింగేశ్వర స్వామి ఉత్సవ మూర్తులతో గ్రామోత్సవం నిర్వహించారు. కమిటీ చైర్మన్ మార్తల రాజారెడ్డి, ఈఓ శ్రీధర్, పాలకమండలి, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి



రాజుపాళెంలో అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళి అర్పిస్తున్న మాలమహానాడు నాయకులు



మైదుకూరు: అంబేడ్కర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న రఘురామిరెడ్డి, జెడ్పీ చైర్మన్ రామగోవిందరెడ్డి తదితరులు



అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సుధ

ప్రొద్దుటూరు : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఆశయాల సాధనకు యువత కృషి చేయాలని పశువైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సీహెచ్ శ్రీనివాస ప్రసాద్ తెలిపారు. మండలంలోని గోపవరం పంచాయతీలో ఉన్న పశువైద్య కళాశాలలో సోమవారం అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన, ఉపన్యాస పోటీలు నిర్వహించారు. విద్యార్థులకు ప్రిన్సిపాల్ డాక్టర్ సీహెచ్ శ్రీనివాస ప్రసాద్ బహుమతులను అందజేశారు.

■ స్థానిక వైఎస్సార్ ఇంజనీరింగ్ కాలేజీలో సోమవారం అంబేడ్కర్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య బి.జయరామిరెడ్డి, ఆచార్య జె.జయచంద్రారెడ్డి, ఎన్ఎస్ కోఆర్డినేటర్ సౌజన్య, హరినాథ్‌రెడ్డి, నాన్‌టీచింగ్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

■ ప్రొద్దుటూరు బార్ అసోసియేషన్ కార్యాలయంలో సోమవారం డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది కొండారెడ్డి, అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఓబులేసు, న్యాయవాదులు లత, బాలాజీ, సుమంత్ కుమార్, వెంకట మౌలి, అనిల్ కుమార్ పాల్గొన్నారు.

■ స్థానిక మైదుకూరు రోడ్డులోని అంబేడ్కర్ విగ్రహానికి సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బి.రామయ్య, ఏరియా కార్యదర్శి పి.సుబ్బరాయుడు పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు చంద్రశేఖర్, మద్దిలేటి, ప్రమీల, యేసోఎబ్, సుజాత, ఏఐఎస్ఎఫ్ పట్టణ కార్యదర్శి పీటర్, ఉపాధ్యక్షుడు టోని, సహాయ కార్యదర్శులు రాహుల్, తౌసిఫ్ తదితరులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ భవన్ ఏర్పాటు చేస్తాం

మున్సిపాలిటీ పరిధిలోని మూడో కాలనీలో అంబేడ్కర్ భవన్ కోసం గతంలో 32 సెంట్ల స్థలాన్ని కేటాయించడం జరిగిందని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి తెలిపారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి సందర్భంగా స్థానిక మైదుకూరు రోడ్డులోని అంబేడ్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాల వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ తలారి పుల్లయ్య, సుదర్శన్, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

■ స్థానిక మున్సిపల్ కార్యాలయంలో సోమవారం అంబేడ్కర్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి మున్సిపల్ కమిషనర్ పూలమాల వేసి నివాళి అర్పించారు. డీఈ దస్తగిరి, అధికారులు పాల్గొన్నారు.

ఘనంగా అంబేడ్కర్ జయంతి

ప్రొద్దుటూరు కల్చరల్ : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతిని సోమవారం విద్యార్థి, యువజన, కుల, దళిత, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మాలమహానాడు (చెన్నయ్య వర్గం) జిల్లా అధ్యక్షుడు జేష్టాది భాస్కర్ ఆధ్వర్యంలో జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిలో అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఆనంద్‌బాబు చేతుల మీదుగా పేషెంట్లకు బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాలమహానాడు జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు రాజేష్, పట్టణాధ్యక్షుడు పవన్, స్వరూస్, హరూన్, సన్నా, శివ, నాగేంద్ర పాల్గొన్నారు.

స్థానిక మైదుకూరు రోడ్డులోని పాండురంగస్వామి ఆలయ సమీపంలోని అంబేడ్కర్ విగ్రహానికి విద్యార్థి, యువజన, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పూలమాల వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో నాయకులు గద్దం నరసింహులు, ఓబులేసు, జగన్, బయన్న, శ్రవణ్, రంగనాయకులు, దాసు, నరసింహ, బెనర్జి తదితరులు పాల్గొన్నారు.

■ స్థానిక పాతబస్టాండ్ సమీపంలోని అంబేడ్కర్ విగ్రహానికి ఏపీటీఎఫ్ ఆధ్వర్యంలో పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. కార్యక్రమంలో ఏపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్యాంసుందర్‌రెడ్డి, ఎంఈఓలు రవిశంకర్, వంశీకృష్ణ, ఏపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరెడ్డి, నాయకులు సుబ్బారెడ్డి, రమణారెడ్డి, సయ్యద్ బాషా, చాంద్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

■ స్థానిక బీసీ ప్రజా చైతన్య సమాఖ్య కార్యాలయంలో అంబేడ్కర్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. బీసీ ప్రజా చైతన్య సమాఖ్య అధ్యక్షుడు బొర్రా రామాంజనేయులు, వైస్ ప్రెసిడెంట్ భాస్కర్, నాయులు జీసీ పుల్లయ్య, కొత్తపల్లె శీను, మడక సంటెయ్య, భాస్కర్ రావు, కిరణ్‌కుమార్, మల్లికార్జున పాల్గొన్నారు.

■ మైదుకూరు రోడ్డులోని అంబేడ్కర్ విగ్రహానికి మూవ్‌మెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ ఆధ్వర్యంలో పూలమాల వేసి నివాళి అర్పించారు. ఎంపీజే రాష్ట్ర కార్యదర్శి సలీం, రాయలసీమ ఇన్‌చార్జి అయూబ్ ఖాన్, పట్టణాధ్యక్షుడు హుసేన్‌బాషా, కార్యదర్శి రఫి, అస్లాం, అల్లాబకాష్, జమా అతె ఇస్లామి హింద్ పట్టణాధ్యక్షుడు షఫి, సమద్ పాల్గొన్నారు.

రాజుపాళెం : రాజుపాళెంలో అంబేడ్కర్ విగ్రహానికి మాల మహానాడు ఆధ్వర్యంలో పాలాభిషేకం చేసి పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. కార్యక్రమంలో మాలమహానాడు రాష్ట్ర కార్యదర్శి పెరుమాళ్ల నాగరాజు, రమేష్, ఓబులేసు, చిట్టి, సువార్తమ్మ, ఇస్మాయేల్, కిరణ్, రాము, అంకాల్, రామసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

మైదుకూరులో..

మైదుకూరు : పట్టణంలో సోమవారం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మానికింది వెంకటేష్, సంజీవ్, జయచంద్ర, కైపు భాస్కర్, ఓబన్న మాదిగ, ఏడీసీ లక్ష్మయ్య బాబు, రవికుమార్ పాల్గొన్నారు.

■ ఎమ్మార్పీఎస్ పేరిపోగు వెంకటేశ్వరరావు వర్గం ఆధ్వర్యంలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో సమితి రాష్ట్ర కార్యదర్శి మిద్దె వెంకటరమణ, జిల్లా అధ్యక్షుడు శివ, హరిబాబు, వెంకటసుబ్బయ్య పాల్గొన్నారు.

■ స్థానిక ఆర్టీసీ డిపోలో ఎస్సీ, ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంతిని నిర్వహించారు. ముఖ్య అతిథిగా డిపో మేనేజర్ శ్రీరామ్ కుమార్ పాల్గొని అంబేడ్కర్ చిత్రపటం వద్ద నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆర్టీసీ అధికారులు విజయమ్మ, సరోజమ్మ, ఉమ, ఎన్ఎంయూఏ కార్యదర్శి వీఎస్ రాయుడు, అసోసియేషన్ అధ్యక్షుడు పురుషోత్తం, కార్యదర్శి మాణిక్యాలరావు, రీజనల్ కమిటీ సభ్యుడు శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

■ మైదుకూరు జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంతిని నిర్వహిచారు. అసోసియేషన్ అధ్యక్షుడు సోమేశుల శివప్రసాద్, ప్రధాన కార్యదర్శి ఏవీ శివరామ్, జాయింట్ సెక్రటరీ చిలుంగారి కృష్ణమూర్తి, సీనియర్ నాయకులు ఆర్.శ్రీనివాసులు, మూలె నాగిరెడ్డి, జేకే చారి తదితరులు పాల్గొన్నారు.

■ మైదుకూరు మున్సిపల్ కార్యాలయంలో అంబేడ్కర్ చిత్రపటం వద్ద మున్సిపల్ చైర్మన్ మాచనూరు చంద్ర, కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి పూలమాల వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్లు షరీఫ్, భరత్ కుమార్‌రెడ్డి, మున్సిపల్ మేనేజర్ పరమేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అణగారిన వర్గాల ఆశాజ్యోతి అంబేడ్కర్

మైదుకూరు : డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ అణగారిన వర్గాల ఆశాజ్యోతి అని మైదుకూరు మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ క్రమశిక్షణ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు శెట్టిపల్లె రఘురామిరెడ్డి, జెడ్పీ చైర్మన్ ముత్యాల రామగోవిందరెడ్డి అన్నారు. మైదుకూరులోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో సోమవారం బీఆర్ అంబేడ్కర్ 134వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి వారు పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద, బడుగు బలహీన వర్గాల వారి అభ్యున్నతి కోసం అంబేడ్కర్ పాటుపడ్డారన్నారు. ప్రతి ఒక్కరూ ఆయన ఆశయాల మేరకు నడుచుకోవాలని పిలుపునిచ్చారు. అంబేడ్కర్‌కు నివాళి అర్పించిన వారిలో వ్యవసాయ శాఖ ప్రభుత్వ మాజీ సలహాదారుడు ఇరగంరెడ్డి తిరుపాల్ రెడ్డి, ఎంపీపీలు వీరనారాయణరెడ్డి, లక్ష్మయ్య, వైస్ ఎంపీపీ ఊటుకూరు రఘురామిరెడ్డి, రెడ్యం వెంకటసుబ్బారెడ్డి, శ్రీమన్నారాయణ రెడ్డి, రాఘవరెడ్డి, డి.శ్రీనివాసుల రెడ్డి, నేట్లపల్లె శివరామ్, జేష్టాది రవి కుమార్, తవ్వా వెంకటయ్య, ఏవీ సుబ్బారెడ్డి, కేపీ లింగన్న, మున్సిపల్ వైస్ చైర్మన్ షరీఫ్, భరత్ కుమార్‌రెడ్డి, నానుబాల వెంకటసుబ్బయ్య పాల్గొన్నారు.

దువ్వూరు : భారత రత్న, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ 134వ జయంతిని పురస్కరించుకుని సోమవారం దువ్వూరు మండల పరిషత్ కార్యాలయంలో అంబేడ్కర్ చిత్రపటానికి ఎంపీపీ కానాల జయచంద్రారెడ్డి పూలమాలతో నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ బీఆర్ అంబేడ్కర్ అడుగుజాడల్లో నడవాలని తెలిపారు. ఆయన ఆశయాల సాధనకు వైఎస్సార్‌సీపీ కృషి చేస్తుందని పేర్కొన్నారు. ఎంపీడీఓ రామకృష్ణయ్య, కార్యాలయ సిబ్బంది రమణారెడ్డి, నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చాపాడు : స్థానిక మండల పరిషత్ కార్యాలయ సభా భవనంలో సోమవారం రాజ్యాంగ నిర్మాణ డా.బీఆర్. అంబేడ్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యాలయ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ రామానుజం ఆధ్వర్యంలో డా. బీఆర్ అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన గొప్పతనం గురించి స్మరించుకున్నారు. కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది రాజన్న, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి బీఎస్.కర్ణమాదిగ తదితరులు పాల్గొన్నారు.

అట్లూరు : అట్లూరు క్రాస్‌రోడ్డులోని సీపీఎం కార్యాలయంలో అంబేడ్కర్ జయంతిని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు చాన్‌బాషా, మండల కార్యదర్శి రమణయ్య అంబేడ్కర్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అంబేడ్కర్ దేశానికి చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు.

బి.మఠంలో..

బ్రహ్మంగారిమఠం : రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ 134వ జయంతి వేడుకలు సోమవారం వైఎస్సార్‌సీపీ గ్రామ సచివాలయాల కన్వీనర్ జోగయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. బి.మఠం పోలీస్‌స్టేషన్ సమీపంలో ఉన్న అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో బి.మఠం ఏఎస్ఐ గురప్ప, ఉపాధ్యాయులు ప్రభాకర్ రాధాకృష్ణమూర్తి, సూర్యనారాయణ, ఎస్సీ, ఎస్టీ, బీసీ, బహుజన సంఘం నాయకులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ ఆశయసాధనకు కృషి చేద్దాం

బద్వేలు అర్బన్ : రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ అడుగుజాడల్లో ప్రతిఒక్కరూ నడిచి ఆయన ఆశయసాధనకు కృషి చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ సుధ పిలుపునిచ్చారు. అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకుని సోమవారం స్థానిక నెల్లూరురోడ్డులోని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంబేడ్కర్ ఆశయాలను ఆదర్శంగా తీసుకుని సమసమాజాన్ని స్థాపించేందుకు గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో అణగారిన వర్గాలకు గౌరవం, న్యాయం అందించడానికి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కృషి చేశారని అన్నారు. తొలుత ఆర్అండ్‌బి బంగ్లా నుండి అంబేడ్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్‌రెడ్డి, మున్సిపాలిటీ అధ్యక్షుడు సుందర్‌రామిరెడ్డి, మున్సిపల్ వైస్‌చైర్మన్లు గోపాలస్వామి, సాయిక్రిష్ణ, వైఎస్సార్‌సీపీ బూత్‌కన్వీనర్ల విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యద్దారెడ్డి, జెడ్పీటీసీ చిన్నపోలిరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శులు పోలిరెడ్డి, బ్రహ్మానందరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు రమేష్‌బాబు, మాజీ ఎంపీపీ వెంకటేశ్వర్‌రెడ్డి, మాజీ కార్పొరేషన్ల డైరెక్టర్లు కేశవరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, మల్లికార్జునరెడ్డి, వైపీయూ పాలక మండలి సభ్యులు కె.వి.సుబ్బారావు, మాజీ మున్సిపల్ చైర్మన్ డాక్టర్ బి.మునెయ్య, మండల అధ్యక్షుడు మల్లేశ్వర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాసంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో..

అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకుని ప్రజా సంఘాల ఆధ్వర్యంలో స్థానిక మార్కెట్‌యార్డు నుండి నెల్లూరురోడ్డులోని అంబేడ్కర్ విగ్రహం వరకు బైక్‌ర్యాలీ నిర్వహించి అనంతరం అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో దళిత ప్రజా సంఘాల నాయకులు ఎన్.చెన్నరాయుడు, శ్రీనివాసవర్మ, బి.సి.రమణ, బ్రహ్మయ్య, ఓ.ఎస్.వి.ప్రసాద్, జాలగురవయ్య, ఇమ్మానియేట్, పి.వెంకటరమణ, కూకట్లపల్లిమురళి, సుబ్బరాయుడు, భాస్కర్, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు. అలాగే సీపీఎం ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. పెన్షనర్స్ అసోసియేషన్ కార్యాలయంలో అంబేడ్కర్ జయంతి సందర్భంగా ఆ సంఘం కార్యదర్శి బ్రహ్మయ్య, ఆర్గనైజింగ్ సెక్రటరీ పిచ్చయ్య, గౌరవ సలహాదారులు పుల్లంరాజు ఆధ్వర్యంలో అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

పోరుమామిళ్లలో..

పోరుమామిళ్ల : బడుగు బలహీన వర్గాల ఆశాకిరణం అంబేడ్కర్ జయంతిని సోమవారం పోరుమామిళ్లలో వైఎస్సార్సీపీ, బీజేపీ, కమ్యూనిస్టు, కాంగ్రెస్, టీడీపీ పార్టీలు, ఉపాధ్యాయ సంఘాలు, వివిధ దళిత సంఘాలు, విద్యార్థి సంఘాలు వేరు వేరుగా నిర్వహించాయి. అంబేడ్కర్ విగ్రహానికి అన్ని పార్టీల, సంఘాల నాయకులు పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు.

అంబేడ్కర్ ఆశయ సాధన సమితి ఆధ్వర్యంలో..

ఎమ్మెల్యే డాక్టర్ సుధ, జెడ్పీటీసీ ముత్యాల ప్రసాద్, మండల కన్వీనర్ సీయం బాష, కూటమి అభ్యర్థి రోశన్న, అంబేడ్కర్ ఆశయ సాధన సమితి, దళిత సంఘాల నాయకులు శోభన్‌కుమార్, ముత్యాల చెంద్రాయుడు, జాకోబ్, ఓబులేసు, రామసుబ్బయ్య, సీపీఐ నాయకుడు మస్తాన్, సీపీఎం నాయకుడు భైరవప్రసాద్, వీరయ్య, జయరాములు, దళిత నాయకులు అంబేడ్కర్ విగ్రహానికి పలుమాల వేసి నివాళి అర్పించారు. అలాగే కృష్ణశారద డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ మాజీ సలహాదారు నాగార్జునరెడ్డి అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు.ఎస్టీయూ, ఏపీటీఎఫ్ సంఘాలు వేరువేరుగా అంబేడ్కర్ చిత్రపటానికి నివాళి అర్పించారు.



గోపవరం: నివాళులర్పిస్తున్న మాలమహాసేన నాయకులు



ప్రొద్దుటూరు జిల్లా ప్రభుత్వాస్పత్రిలో పండ్లు అందిస్తున్న ఆస్పత్రి సూపరింటెండెంట్ ఆనంద్‌బాబు

కాశినాయనలో..

కాశినాయన : మండలంలోని అన్ని గ్రామ సచివాలయాలు, గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో స్థానిక సర్పంచ్‌ల ఆధ్వర్యంలో సోమవారం డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సర్పంచ్‌ల ఆధ్వర్యంలో గ్రామసభలు ఏర్పాటు చేసి గ్రామాల్లో చేపట్టనున్న అభివృద్ధి పనులను గుర్తించారు.

కలసపాడులో..

కలసపాడు : స్థానిక ఆర్టీసీ బస్టాండు వద్ద సోమవారం అంబేడ్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా దళిత నాయకులు, హెడ్ కానిస్టేబుల్ నాగార్జున అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో దళిత నాయకులు థామస్, జాన్‌బాబు, అంబేడ్కర్, ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.

గోపవరంలో..

గోపవరం : అంబేడ్కర్ జయంతి సందర్భంగా సోమవారం బద్వేలు పట్టణంలోని మాలమహాసేన కార్యాలయంలో ఘనంగా జరుపుకున్నారు. ముందుగా మాలమహాసేన రాష్ట్ర కార్యదర్శి మీసాలరవి ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు శిఖామణి, బాలగురయ్య, చంద్రన్న తదితరులు పాల్గొన్నారు.

జాగ్రత్తలు పాటిస్తే అగ్ని ప్రమాదాలు దూరం

బద్వేలు అర్బన్ : జాగ్రత్తలు పాటిస్తే చాలావరకు అగ్ని ప్రమాదాలు దూరం చేయవచ్చని బద్వేలు మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్ వి.శేఖర్‌రావు, ఆర్టీసీ డీఎం ఆర్.సి.నిరంజన్, ఫైర్‌ఆఫీసర్ ఎం.చంద్రుడు పేర్కొన్నారు. అగ్నిమాపక వారోత్సవాల సందర్భంగా సోమవారం స్థానిక ఫైర్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ చిన్న చిన్న పొరపాట్ల వలనే అగ్ని ప్రమాదాలు సంభవిస్తుంటాయని, అలాకాకుండా విద్యుత్ వాడకం, గ్యాస్ వినియోగం వంటి వాటిపై అవగాహన పెంచుకోవడం ద్వారా అగ్ని ప్రమాదాలు దూరం చేయవచ్చని అన్నారు. అలాగే పాఠశాలలు, షాపింగ్ కాంప్లెక్స్‌లు, ఆసుపత్రులలో తప్పనిసరిగా అగ్ని ప్రమాద నివారణ యంత్రాలు ఏర్పాటుచేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా అమరవీరుల ఆత్మశాంతికై మౌనం పాటించి నివాళులు అర్పించారు. అనంతరం వారోత్సవాల కరపత్రాలను విడుదల చేశారు. అలాగే అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో లీడింగ్ ఫైర్‌మెన్లు సుధాకర్, హరికృష్ణ, డ్రైవర్ ఆపరేటర్లు చెన్నయ్య, ప్రభాకర్‌రావు, ఫైర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



అగ్నిమాపక వారోత్సవాల కరపత్రాలను విడుదల చేస్తున్న ఎంవీఐ, డీఎం, అగ్నిమాపక సిబ్బంది

కనీస జాగ్రత్తలతో అగ్నిప్రమాదాల నివారణ

ప్రొద్దుటూరు క్రైం : కనీస జాగ్రత్తలు తీసుకుంటే అగ్నిప్రమాదాలు జరగవని మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున తెలిపారు. స్థానిక ఫైర్‌స్టేషన్‌లో అగ్నిమాపక వారోత్సవాల ప్రారంభ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ కమిషనర్‌తో పాటు ఏపీపీ మార్తల సుధాకర్‌రెడ్డి హాజరయ్యారు. ముందుగా అగ్నిమాపక వారోత్సవాల కరపత్రాలను ఆవిష్కరించారు. సహాయ జిల్లా అగ్నిమాపక అధికారి రఘునాథ్ మాట్లాడారు. అనంతరం అగ్నిమాపక పరికరాలు, అవి పని చేయు విధానం గురించి విద్యార్థులకు, సీఎంఆర్ షాపింగ్ మాల్ సిబ్బందికి వివరించారు.

అగ్నిమాపక అమర జవాన్లకు ఘన నివాళి

మైదుకూరు : అగ్నిమాపక వారోత్సవాల సందర్భంగా సోమవారం మైదుకూరులోని అగ్నిమాపక కేంద్రంలో అగ్నిమాపక అమర జవాన్లకు ఘన నివాళి అర్పించారు. వారోత్సవాల ప్రారంభ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తహసీల్దార్ రాజసింహ నరేంద్ర, ఫైర్ స్టేషన్ ఇన్‌చార్జి అధికారి బి.సత్యరాజు, సిబ్బంది అమర జవాన్లకు నివాళి అర్పిస్తూ రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం అంబేడ్కర్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటం వద్ద నివాళి అర్పించారు. అగ్నిమాపక వారోత్సవాల కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా అగ్నిమాపక యంత్ర పరికరాల పనితీరును తహసీల్దార్ రాజసింహ నరేంద్రకు అగ్నిమాపక సిబ్బంది వివరించారు. కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులకు అగ్ని ప్రమాదాలపై అవగాహన కల్పించారు.



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న కమిషనర్ మల్లికార్జున, ఏపీపీ, అగ్నిమాపక అధికారి

అగ్నిప్రమాద వారోత్సల కరపత్రాలు విడుదల

పోరుమామిళ్ల : అగ్నిప్రమాదాల వారోత్సవాల సందర్భంగా మొదటి రోజు పోరుమామిళ్ల అగ్నిమాపక కేంద్రంలో ఫైర్ ఆఫీసర్ నజీర్ అహమ్మద్ ఆధ్వర్యంలో కరపత్రాలు విడుదల చేశారు. ఎస్టీయూమండల అధ్యక్షుడు పుల్లయ్య, వైష్ణవి పాఠశాల కరస్పాండెంట్ రామకృష్ణ, వెంగమాంబ పాఠశాల కరస్పాండెంట్ పుల్లపనాయుడు పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులకు అగ్నిమాపక విడిభాగాలు చూపించారు. అగ్నిప్రమాదాల నివారణ, అగ్ని ప్రమాద వారోత్సవాల గురించి నజీర్ అహమ్మద్ వివరించారు.

శెట్టివారిపల్లెలో వైఎస్సార్‌సీపీ నేతల సందడి

మైదుకూరు : మున్సిపాలిటీ పరిధిలోని శెట్టివారిపల్లెలో సోమవారం గ్రామదేవత పోలేరమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట ముగింపు ఉత్సవాల్లో వైఎస్సార్‌సీపీ నేతలు సందడి చేశారు. పార్టీ క్రమశిక్షణ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు శెట్టిపల్లె రఘురామిరెడ్డి, జెడ్పీ చైర్మన్ ముత్యాల రామగోవిందరెడ్డి, పార్టీ జిల్లా అధ్యక్షుడు పి.రవీంద్రనాథ్‌రెడ్డి, వ్యవసాయశాఖ ప్రభుత్వ మాజీ సలహాదారుడు ఇరగంరెడ్డి తిరుపాల్‌రెడ్డి తదితరులు పోలేరమ్మ ఆలయంలో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకులు ఆస్పత్రి సలహా కమిటీ మాజీ సభ్యుడు అమర్‌నాథ్‌రెడ్డి, మధు రెడ్డి, రవిరెడ్డి తదితరులు వారికి ఘన స్వాగతం పలికి అమ్మవారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. అనంతరం ఉత్సవ కమిటీ నిర్వహించిన రాష్ట్రస్థాయి బండలాగుడు పోటీలను మాజీ ఎమ్మెల్యే రఘురామిరెడ్డి, జెడ్పీ చైర్మన్ రామగోవిందరెడ్డి, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు రవీంద్రనాథ్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ నేతలను పోలేరమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట ఉత్సవ కమిటీ నాయకులు శాలువా, పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఉత్సవాల్లో పాల్గొన్న వారిలో ఉద్యాన శాఖ మాజీ సలహాదారుడు సంబటూరు ప్రసాద్‌రెడ్డి, బ్రహ్మంగారిమఠం, చాపాడు ఎంపీపీలు వీరనారాయణరెడ్డి, లక్ష్మయ్య, ఆర్టీసీ మాజీ జోనల్ చైర్మన్ రెడ్యం వెంకటసుబ్బారెడ్డి, కేసీ కెనాల్ ప్రాజెక్టు కమిటీ మాజీ చైర్మన్ డి.శ్రీనివాసులు రెడ్డి, మైదుకూరు వైస్ ఎంపీపీ ఊటుకూరు రఘురామిరెడ్డి, సీనియర్ నాయకుడు ఏవీ సుబ్బారెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ శ్రీమన్నారాయణరెడ్డి, సింగిల్ విండో చైర్మన్లు మూలే సుధాకర్‌రెడ్డి, రాఘవరెడ్డి, మున్సిపాలిటీ వైస్ చైర్మన్ షరీఫ్, భరత్ కుమార్‌రెడ్డి తదితరులు ఉన్నారు.



వైఎస్సార్‌సీపీ నేతలను సత్కరిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు

చట్టం కొందరికే చుట్టమైంది

అంబేడ్కర్ జయంతి సందర్భంగా నివాళి అర్పించిన మాజీ ఎమ్మెల్యే రాచమల్లు

ప్రొద్దుటూరు : అధికార పార్టీ ప్రభావం కారణంగా చట్టం కొందరికే చుట్టమైందని మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాదరెడ్డి తెలిపారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి సందర్భంగా స్థానిక పాత బస్టాండ్‌లోని ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా రాచమల్లు మాట్లాడుతూ అంబేడ్కర్ కలలుగన్న స్వరాజ్యం ప్రస్తుతం లేదన్నారు. ప్రజలకు రక్షణగా ఉండాల్సిన చట్టం కొందరికే చుట్టం అయిందని, ప్రశ్నిస్తే కేసులు పెడుతున్నారన్నారు. హక్కులు అడిగితే దాడులు చేస్తున్నారని, స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలు పూర్తిగా కరువయ్యాయన్నారు. గతంలోనే స్వయాన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దళితుల ఇళ్లలో ఎవరైనా పుట్టాలని కోరుకుంటారా అని అన్నారన్నారు. ప్రజలే ప్రభువులను ఎన్నుకోవాలని అంబేడ్కర్ సూచించారన్నారు. ప్రజలందరూ వైఎస్ జగన్‌ను సీఎంగా, తనను ఎమ్మెల్యేగా గెలిపించేందుకు ఓట్లు వేశారని, ఈవీఎంలు నిర్ణయించిన వారే అధికారంలోకి వచ్చారన్నారు. అవినీతిలేని పరిపాలన ఉన్నప్పుడే ప్రజలకు న్యాయం జరుగుతుందని తెలిపారు. దేశ విదేశాలను తిరిగి అంబేడ్కర్ అందరికి సమాన హక్కులు కల్పించేందుకు భారత రాజ్యాంగాన్ని రూపొందించారన్నారు. విద్య, ఆరోగ్యం లాంటి అంశాలన్నీ కులమతాలకు అతీతంగా అందరికి సమానంగా వర్తింపజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాలమహానాడు జాతీయ అధ్యక్షుడు గోసామనోహర్, వైఎస్సార్‌సీపీ మహిళా విభాగం నియోకవర్గ అధ్యక్షురాలు చింతల దానమ్మ, మున్సిపల్ వైస్ చైర్మన్ ఆయిల్ మిల్ ఖాజా, వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు పోరెడ్డి నరసింహారెడ్డి, టీటీడీ పాలక మండలి మాజీ సభ్యుడు టంగుటూరు మారుతి ప్రసాద్, కౌన్సిలర్లు సత్యం, రాగుల శాంతి, ఎమ్మార్పీఎస్ సుధాకర్, ఓబులేసు, రఫి, బీసీ కార్పొరేషన్ల మాజీ డైరెక్టర్లు చౌడం రవి, తుపాకుల వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.



పాతమార్కెట్‌లోని అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళి అర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే రాచమల్లు

■ అంబేడ్కర్ జయంతి సందర్భంగా కారెం శివాజీ వర్గానికి చెందిన ఏపీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అల్లూరి గంగన్న ఆధ్వర్యంలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో నాయకులు జింకా సుబ్రహ్మణ్యం, చెన్నయ్య, బిర్రు దానియేల్, ప్రవీణ్, యాకోబ్ పాల్గొన్నారు.

■ అంబేడ్కర్ జయంతి సందర్భంగా డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. నాయకులు సుబ్బారావు, వెంకటేష్ పాల్గొన్నారు.

■ అంబేడ్కర్ సేన ఆధ్వర్యంలో మైదుకూరు రోడ్డులోని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అంబేడ్కర్ సేన రాష్ట్ర కన్వీనర్ దప్పెళ్ల దేవదాసు, సెక్రటరీ ఎస్‌బీ సాగర్, మడూరు ప్రశాంత్‌కుమార్, అరుణ్, శివకుమార్ పాల్గొన్నారు.

■ స్థానిక నందిసీ క్లాత్ మార్కెట్‌లోని మహాజన రాష్ట్ర సమితి కార్యాలయంలో అంబేడ్కర్ జయంతి నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ ఎర్రన్న, మహాజన రాష్ట్ర సమితి అధ్యక్షుడు చంద్రశేఖర్, బీసీ సంక్షేమ సంఘం నాయకులు కృష్ణయ్య, రామాంజనేయులు, తిరుపతయ్య, అనంతయ్య తదితరులు పాల్గొన్నారు.